
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 27-4-2025
పేజీలు : 6

## జిల్లాలో 244 కేంద్రాలు..

యాసంగిలో రైతులు వరి సాగు వైపు మొగ్గు చూపారు. ఇంట్లో సిరులు కురిపిస్తుందని ఆశపడ్డ రైతులకు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలు పోసుకొని ఎదురుచూస్తున్నారు. కేంద్రాల వద్దకు లారీలు రాకపోవడం, రైస్‌మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వకపోవడంతో ధాన్యాన్ని గోదాముల్లో నిల్వ చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టెక్స్‌టైల్ వీవింగ్ పార్కులో నిర్మించిన షెడ్లను ఉపయోగించుకుంటున్నారు. అయినా జిల్లాలో కొనుగోళ్లలో వేగం మాత్రం పెరగడం లేదు. జిల్లాలో 246 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఐకేపీ ద్వారా 192 కేంద్రాలు, సింగిల్ విండోల ద్వారా 46 కేంద్రాలు, డీసీఎంఎస్ ఒకటి, మెప్మా 7 కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా 244 కేంద్రాలు ప్రారంభించారు. ఇందులో 234 కేంద్రాల్లో మాత్రమే కొనుగోళ్లు జరుగుతున్నాయి. జిల్లాలో 1.78 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా 3.67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనాలు వేశారు. ఇందులో 2.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డురకం, 8 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సన్న రకం వస్తుందని అంచనాలు వేశారు. ఇందులో పౌర సరఫరాల శాఖ 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అంచనా వేసింది. ఏప్రిల్ మాసంలో 75 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉండగా 31 వేల 454 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. ఐకేపీ ద్వారా 25,230 మెట్రిక్ టన్నులు, సింగిల్‌విండోల ద్వారా 5,372మెట్రిక్ టన్నులు, డీసీఎంఎస్ ద్వారా 312 మెట్రిక్ టన్నులు, మెప్మా ద్వారా 539 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యంలో 23,344 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేంద్రాల నుంచి తరలించారు. 4,282 మంది రైతుల నుంచి కొనుగోలు చేసిన 31,454 మెట్రిక్ టన్నుల ధాన్యంలో 212 మంది రైతులకు సంబంధించి 1,165 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే ఆన్‌లైన్ చేశారు. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో 40 మెట్రిక్ టన్నుల ధాన్యం డబ్బులు రూ.9 లక్షల వరకు మాత్రమే జమ చేశారు. నత్తనడకన సాగుతున్న కొనుగోళ్లకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు.



# కొనుఘోల్లు

కరీంనగర్ ఏప్రిల్ 26 :
అన్నదాతల ఆశలకు కష్టాలు తోడయ్యాయి. యాసంగి ధాన్యం అమ్ముకోవడానికి రైతులు నానా తిప్పలు పడుతున్నారు. రవాణా, కాంటాల జాప్యంతో కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో భగ్గుమంటున్న ఎండల్లో సౌకర్యాలు లేక చెట్ల నీడలో ఉంటూ ధాన్యం ఎప్పుడు కొనుగోలు చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. ఆవేదనకు గురైన రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా అధికార యంత్రాంగం మాత్రం నామమాత్రంగా స్పందిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలుపై 'ఆంధ్రజ్యోతి' బృందం క్షేత్రస్థాయిలో కేంద్రాలను విజిట్ చేసి రైతుల ఆవేదనను తెలుసుకుంది.

### రోడ్డెక్కుతున్న రైతులు...

కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, ధాన్యం రవాణాకు లారీలు రాకపోవడం, కాంటా పెట్టకపోవడం వంటి సమస్యలతో సతమతమవుతున్న రైతులు ప్రతి రోజు ఏదో ఒక కేంద్రం వద్ద ఆందోళనలు చేస్తున్నారు. వీర్నపల్లి మండల రైతులు జిల్లా కలెక్టరేట్‌కు తరలివచ్చి ధర్నా, రాస్తారోకోలు నిర్వహించారు. కోనరావుపేట మండలం అజ్మీరా తండా మహిళా రైతులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. గంభీరావుపేట, చందుర్తి, ఇల్లంతకుంట ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలాల్లో రైతులు ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై నిరసనలు, ఆందోళనలు నిర్వహించారు. మరోవైపు వడగళ్లకు వరిపంటతో పాటు నష్టం వాటిల్లుతుందనే ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

### రైతుల సంక్షేమం కోసమే భూభారతిచట్టంతో

# సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం

- విచారణ,సర్వే జరిపిన తర్వాతే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు
- గ్రామాల వారీగా రికార్డుల నిర్వహణ
- అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 26,ప్రజాజ్యోతి:
రైతుల భూ సమస్యలు పరిష్కరించి వారి సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.శనివారం కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ రైతువేదిక,కొత్తపల్లిలోని రైతువేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడుతూ ధరణి చట్టంలో సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించలేదని భూభారతి చట్టంలో మాత్రం పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

మిగతా 3లో...



### భూమి ఉన్న ప్రతి రైతుకు

# భూ భద్రత కల్పిస్తాం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు
- మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక
- రంగంపల్లి లోని ఆర్ ఆర్ గార్డెన్స్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

మిగతా 4లో...

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం: సీఐ ప్రకాష్ గౌడ్



**చొప్పదండి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):**
శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ చెప్పారు. చొప్పదండి మండల కేంద్రంలో శనివారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, తెలంగాణ చౌరస్తా మీదుగా పుర వీధుల గుండా పోలీస్ స్టేషన్ వరకు 100 మంది ప్రత్యేక పోలీస్ లు ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు. ప్రజల భద్రతకు పోలీసులు నిత్యం అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చొప్పదండి ఎస్సై మామిడాల సురేందర్,రామడుగు ,గంగాధర పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన మండల నాయకులు



**కోనరావుపేట:ఏప్రిల్.26(ప్రజా జ్యోతి):**
దర్మారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము ఎల్లయ్య గారి తండ్రి కొమ్ము రాజయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అలాగే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఇందులో నాయకులు మల్యాల దేవయ్య పాక్స్ చైర్మన్ బండ నరసయ్య మాజీ ఎంపిటిసి చంద్రయ్య గున్నాల లక్ష్మణ్ సిద్దంశెట్టి శ్రీనివాస్ నాగుల రాజు పొట్లపల్లి గోపాలరావు శివతేజరావు ఉన్నారు.

## సైనిక్ స్కూల్ ను సందర్శించిన గురుకులాల కార్యదర్శి



**చొప్పదండి ,ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి అలుగు వర్షిని శుక్రవారం సాయంత్రం చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ పాఠశాలను సందర్శించారు. శుక్రవారం రాత్రి స్కూల్లోనే బస చేసి శనివారం పాఠశాల కార్యక్రమాలను పర్యవేక్షించారు. డ్రిల్, శారీరక శిక్షణ, ట్రెక్కింగ్ లో పాల్గొన్నారు. డైనింగ్ హాల్లో క్యాడేట్లతో అల్పాహారం తీసుకున్నారు. క్యాడెట్లు విజయం సాధించాలనే పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. రుక్మాపూర్ సైనిక్ స్కూల్ కు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యదర్శి వెంట జోనల్ అధికారులు ఎం భీమయ్య,ప్రత్యూష ప్రధాన కార్యాలయ సిబ్బంది శర్మ, కిషోర్, పాఠశాల డైరెక్టర్ కేసీ రావు, ప్రిన్సిపల్

# ప్రతిపక్ష నేతగానైనా తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించండి



**రామగిరి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నీ ఉద్దేశించి తెలంగాణ ఉద్యమ కారులు భావోద్వేగపూరిత విజ్ఞప్తి చేస్తున్నారు. "ఉద్యమ సమయంలో మేము నిన్ను దేవుడిగా భావించి పాటలు వ్రాసి పొగడ్తలు పాడినా, మమ్మల్ని గుర్తించలేకపోయావు. ఇప్పటికైనా మాకు న్యాయం చేయాలి," అంటూ నూనె రాజేశం ముదిరాజ్ పత్రికా ప్రకటనను ఎస్.ఏం లో విడుదల చేశారు. తెలంగాణ తొలి, మలి, చివరి దశ ఉద్యమకారునిగా, కవి, రచయిత, సోషల్ వర్కర్‌గా, తెలంగాణ ఉద్యమ కారుల పోరంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న నూనె రాజేశం ముదిరాజ్ ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా నైనా, నేడు వరంగల్‌లో జరగబోయే బహిరంగ సభలో తమ బాధను గుర్తించి, ప్రస్తుత ప్రభుత్వానికి తెలిసేలా ఉద్యమకారుల గుర్తింపుని కోరేలా ఒక ప్రతిపక్ష నేతగా మాట్లాడాలని ఆయన పేర్కొన్నారు. "గతంలో మేము పాటలు వ్రాసి నిన్ను మహాశక్తిగా కీర్తించాం. కానీ మాకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోయావు, ఎప్పుడూ మా పూసె ఎత్తలేదు. నేడు అయినా మాకు న్యాయం జరిగేలా మాట్లాడండి. మేము మీతో ఏవైనా ప్రత్యేక డిమాండ్లు చేయడం లేదు. మా హక్కును గుర్తించమని మాత్రమే కోరుతున్నాం," అని నూనె రాజేశం ముదిరాజ్ కోరారు. వరంగల్ సభలో తెలంగాణ ఉద్యమకారులపై కేసీఆర్ స్పందన కోరాకు వారు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ను రైతులకే కేటాయించాలి

**చొప్పదండి, ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి):**
చొప్పదండి వ్యవసాయ మార్కెట్ లోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు స్థలాన్ని రైతులు శాశ్వతంగా ఉపయోగించుకోవడానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని రైతు మిత్ర ఐక్య సంఘం అధ్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జిల్లాలోనే వ్యవసాయ మార్కెట్ కు మంచి పేరు ఉన్నదని అన్నారు.
రెండు గోదాములను గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనవసరంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు కేటాయించిందని విమర్శించారు. దీని వల్ల రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వరి , మొక్కజొన్న బయట ఆరబోస్తే వర్షానికి తడిసి వరదలో కొట్టుకుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులు తెలుసుకొని ఇంటిగ్రేడ్ మార్కెట్ యార్డ్ ను రైతులు ఉపయోగించుకోవడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అనుమతి ఇప్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రైతులు శాశ్వతంగా ఉపయోగించుకునేందుకు తగిన అనుమతులు ఇప్పించాలని రవీందర్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో గుర్రం రాజశేఖర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమ్మెకు మద్దతుగా పుట్ట మధూకర్

**- సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ డిమాండ్**



**రామగిరి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :**
జేఎన్‌టీయూ మంథని కళాశాలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు చేపట్టిన నిరవధిక దీక్షకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మద్దతు ప్రకటించారు. శనివారం సెంటీనరీ కాలనీలోని దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఆయన, సమ్మె చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లతో చర్చించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మధూకర్ మాట్లాడుతూ, "ఏండ్ల తరబడి కృషి చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ల హక్కులను ప్రభుత్వం గౌరవించాలనీ, పరీక్షలు రాసి, అర్హతలు సాధించి, విద్యార్హతలు పొందిన వారిని నిబంధనలు పేరుతో పక్కన పెట్టడం సరికాదని" ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ జేఎన్‌టీయూ కళాశాలల్లో 1100 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు విధులు నిర్వర్తిస్తున్నారని, వారికి వెంటనే రెగ్యులర్ నియామకాలు కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అలాగే సుమారు మూడువేలకు పైగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యారంగాన్ని బలోపేతం చేయాలంటే అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలు పరిష్కరించాల్సిందేనని, దీక్ష చేస్తూ వారు తమ భవిష్యత్తును రక్షించుకునే యత్నం చేస్తున్నా తరుణంలో ప్రభుత్వం మౌనం వీడి తక్షణమే చర్చలకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మానిఫెస్టోను నమ్మి ప్రజలు అవకాశమిచ్చారని, అయితే ఇప్పటి వరకు హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. విద్యార్థుల భవిష్యత్‌కు భంగం కలగకుండా వెంటనే పరిష్కారం తీసుకురావాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అసిస్టెంట్ ప్రొఫెసర్ల దీక్షకు సంపూర్ణ మద్దతు ఇస్తుందని, సమస్యలు పరిష్కరించే వరకు వారితో పాటే నిలుస్తామని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నిరసన కారులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట రామగిరి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకేశి.రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూధరి సత్యనారాయణ గౌడ్, చింతనరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు కాపరబోయిన భాస్కర్ నాయకులు మ్యాదరవేన కుమార్ యాదవ్, రోర్ల.శ్రీనివాస్, శంకర్ లాల్, మెదగోని రాజన్న గౌడ్, దామెర శ్రీనివాస్, మట్ట రాజు, కాటా అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం: కేవీ.ఎన్ రెడ్డి




**రామగిరి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :**
సెంటినరీ కాలనీ రుద్రమదేవి స్టేడియంలో శనివారం సీ.ఎన్.సీ సమ్మర్ క్రికెట్ కప్ (అండర్-14 %d% 16) పోటీలను ఆర్జీ-3 స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కేవీ నరసింహా రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు వేసవి సెలవుల్లో క్రీడలపై దృష్టి సారించాలని, ప్రతిరోజూ గ్రౌండ్‌కు వెళ్లి వ్యాయామం చేయాలని ఆయన సూచించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు అగ్గి నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్ పీవీ.రావు, తదితరులు పాల్గొన్నారు.

# సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ – 26:** క్లిష్టమైనసర్జరీనివిజయవంతంగాజిల్లాసుపత్రిలోనిర్వహించినందు కు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన ఒక మహిళకు ఆరు నెలల క్రితం సీజరియన్ జరిగిందని, అప్పటి నుండి ఆమె అప్పేండిక్స్ తో బాధ పడుతుందని, నిన్న ప్రైవేట్ ఆసుపత్రిలో ఫిజిషియన్ ను సంప్రదించగా ఇది అప్పేండిక్స్ అని చెప్పడము జరిగింది. ఈ క్రిటికల్ కండిషన్ లో ఆ మహిళ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఏప్రిల్ 25న రావడం జరిగిందని, వెంటనే మహిళను చూసి అడ్మిట్ చేసుకొని , ఏప్రిల్ 26న డా. సాయి ప్రసాద్, జనరల్ సర్జన్, డా. అమరసింహ రెడ్డి లాప్రోస్కోప్ సర్జన్ డా. కె.శ్రీధర్,సూపరింటెండెంట్, డా. స్వాతి, డా. భవాని కలిసి ఆ మహిళకు లాప్రోస్కోప్ సర్జరీ విజయవంతంగా చేశారని తెలిపారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# రైతుల సంక్షేమం కోసమే భూభారతిచట్టంతో సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం

**-విచారణ,సర్వే జరిపిన తర్వాతే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు-గ్రామాల వారీగా రికార్డుల నిర్వహణ**

**అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 26,ప్రజాజ్యోతి:** రైతుల భూ సమస్యలు పరిష్కరించి వారి సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.శనివారం కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ రైతువేదిక,కొత్తపల్లిలోని రైతువేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడుతూ ధరణి చట్టంలో సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించలేదని భూభారతి చట్టంలో మాత్రం పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ధరణి చట్టంలో మాదిరి కాకుండా నూతన చట్టంలో క్షేత్రస్థాయిలో సర్వే చేసి విచారణ జరిపిన తర్వాతే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు చేయనున్నట్లు వివరించారు.ధరణి లో ఉన్న 33 మాడ్యూల్స్ కారణంగా రైతులు తమ భూ సమస్య దేని పరిధిలోకి వస్తుందో తెలియక కోర్టులు,కలెక్టరేట్ చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు.నూతన చట్టంలో మాత్రం రెండంచెల అప్పీలు వ్యవస్థ తీసుకొచ్చారని అన్నారు.భూమి సవరణల కోసం దరఖాస్తు చేసుకుంటే 60 రోజుల్లోగా సమస్య పరిష్కారం అయ్యేలా చట్టం రూపొందించినట్లు వివరించారు.రైతులు తమ భూ సమస్యలకు తహసీల్దార్ వద్ద న్యాయం జరగలేదనుకుంటే ఆర్డీవో వద్దకు అక్కడ సంతృప్తి చెందకుంటే.. కలెక్టర్ భూమి ట్రిబ్యునల్ వద్దకు వెళ్లి అప్పీలు చేసుకోవచ్చని పేర్కొన్నారు.నూతన చట్టంలో అబాదీ,వ్యవసాయేతర భూములు,నివాస స్థలాలకు హక్కులు కల్పించనున్నట్లు వివరించారు.ఆధార్ మాదిరి భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి భూకమతానికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు.ప్రతి గ్రామంలో ఏటా భూ మార్పుల రిజిస్టర్, చెరువులు కుంటలు తదితర నీటి వనరుల రిజిస్టర్, ప్రభుత్వ భూముల రిజిస్టర్, పహాణీ వంటి రికార్డులను మెయింటైన్ చేస్తారని తెలిపారు.గతంలో భూమి దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉండేదని భూభారతి ప్రవేశపెట్టే ముందు తహసీల్దార్, ఆర్డీవోలకు డెలిగేసిన్ ఆఫ్ పవర్స్ ఇవ్వడం ద్వారా గతంలో కలెక్టర్ లాగిన్ లో 11వేల దరఖాస్తులు ఉండగా ప్రస్తుతం వాటి సంఖ్య రెండు వేలకు తగ్గిందన్నారు.రైతులెవరూ ఆందోళన చెందవద్దని అందరి దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం రైతులకు చుట్టంలా వ్యవహరిస్తుందని అన్నారు.ధరణి కారణంగా చెప్పులు అరిగేలా తిరిగినా రైతుల భూ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు.ధరణితో గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు వందల ఎకరాలు తమ పేరిట చేసుకున్నారని విమర్శించారు,ధరణి పోర్టల్ లో తనకు కూడా 20 గుంటలు తక్కువ ఉన్నట్లు నమోదు కావడంతో ఇబ్బంది పడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు రాజు,రాజేష్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**కొనరావుపేట: ఏప్రిల్.26(ప్రజా జ్యోతి):** తిప్పాపురం గ్రామం వేములవాడకు చెందిన ఇద్దరు వ్యక్తులు మూల వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రెండు ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా కొనరావుపేట మండల లోని మంగళ పల్లె గ్రామ శివారులో పట్టుకొని కోనరావుపేట పోలీస్ స్టేషన్ కు తరలిస్తు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు అనుమతి లేకుండా ట్రాక్టర్లలో ఇసుక తరలించినట్లయితే కేసులు నమోదు చేస్తామని అన్నారు.

# రోడ్డు విస్తరణ పనులను సకాలంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**విద్యుత్ పోల్ తరలింపు పనులకు చెల్లింపులు పూర్తి చేయాలి**

**అంతర్గత పెండింగ్ మున్సిపల్ రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి**

**సుల్తానాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ –26:–** సుల్తానాబాద్ పట్టణంలో చేపట్టిన డబ్బులు రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి సుల్తానాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోడ్డు విస్తరణలో భాగంగా పట్టణంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన పరిపాలన అనుమతులను కలెక్టర్ మంజూరు చేశారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. పట్టణంలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు కోసం మున్సిపాలిటీ వెంటనే నిధులను విద్యుత్ శాఖకు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్లో ఉన్న అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆస్తిపన్ను వసూలు పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలో భవన నిర్మాణ పనులపై నిఘా పెట్టాలని, అనుమతులు లేకుండా ఎట్టి పరిస్థితుల్లో భవన నిర్మాణాలు జరగడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోడ్లు భవనాల శాఖ భావ్ సింగ్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ నిహాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు విస్తరణ పనులను సకాలంలో పూర్తి చేయాలి


**అంతర్గత పెండింగ్ మున్సిపల్ రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి**

**సుల్తానాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి):** పట్టణంలో చేపట్టిన డబుల్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి సుల్తానాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోడ్డు విస్తరణలో భాగంగా పట్టణంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన పరిపాలన అనుమతులను మంజూరు చేశారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని సూచించారు. పట్టణంలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు కోసం మున్సిపాలిటీ వెంటనే నిధులను విద్యుత్ శాఖకు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ లో ఉన్న అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు.పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆస్తిపన్ను వసూలు పై శ్రద్ధ వహించాలని తెలిపారు. పట్టణంలో భవన నిర్మాణ పనులపై నిఘా పెట్టాలని, అనుమతులు లేకుండా ఎట్టి పరిస్థితుల్లో భవన నిర్మాణాలు జరగడానికి వీలు లేదని సూచించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోడ్లు భవనాల శాఖ భావ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నిహాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పిస్తాం

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు**

**-మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక**

**-రంగంపల్లి లోని ఆర్ ఆర్ గార్డెన్స్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -26:** భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం పెద్దపల్లి మండలంలోని రంగంపల్లి ఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు.చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్లలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వద్దకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ కింద ఏకకాలంలో 20 వేల కోట్ల పైగా నిధులను విడుదల చేశామని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారమే 600 పిట్లకు లోబడి నిర్మించుకున్న వారిని 4 విడతలు గా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని,600 పిట్లకు ఎక్కువగా నిర్మాణం చేపట్టినాచో ప్రభుత్వం ఇలాంటి నిధులు విడుదల చేయదని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల, సన్న బియ్యం పంపిణీ, గురుకుల పాఠశాలల్లో డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల అందిస్తామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లు బేసిమెంట్ పూర్తి చేసుకున్న నిమ్మన పల్లి గ్రామానికి చెందిన లబ్ది దారుడు తూముల శ్రీనివాస్ కు ప్రభుత్వం విడుదల చేసిన 1 లక్ష రూపాయల చెక్కును లబ్ది దారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్,తహసిల్దార్ రాజయ్య , రైతులు, ప్రజాప్రతినిధులు ,వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదలకు అండగా సమతా ఫౌండేషన్


**అనారోగ్య బాధితునికి 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం**



**ఎల్టిపిసి, ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 26:** నిరుపేదల కు సమత ఫౌండేషన్ అండగా నిలుస్తోంది. పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ న్యూ పోరట్పల్లికి చెందిన ఆత్రం ఆంజనేయులు (28) గత రెండు నెలలుగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో హాస్పటల్ తీసుకెళ్లేందుకు డబ్బులు లేక ఇంటి వద్దనే ఉన్నారు. భార్య నిండు గర్భిణి అనారోగ్యంతో బాధపడుతూ భర్త ప్రాణాలు కాపాడుకునేందుకు దాతలు సహాయం కోరింది. సోయం జనార్దన్ ద్వారా విషయం తెలుసుకున్న సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు మార్వల్ దుర్గం ప్రమీల నగేష్ లు తమ ఎల్టిపిసి కమిటీ సభ్యులతో కలిసి ఆంజనేయులు ను శనివారం రోజు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఆంజనేయులు అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని సమతా ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటామని భరోసా నింపుతూ దాతల సహకారంతో సేకరించిన 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అడగ్గానే మానవత్వంతో స్పందించి సహాయం అందించిన ప్రతి దాతకి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఇంకా మానవతావాదులు ముందుకు వచ్చి ఆంజనేయులు ఆరోగ్య ఖర్చులకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్ సభ్యులు దుర్గం నరసయ్య, ముడిమడుగుల సురేష్, చందనగిరి శివప్రసాద్, జిమ్మిడి శాంతి కుమార్, బాధితుడి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# రాగల 3 రోజులలో అధిక ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం

**.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఏప్రిల్ -26:** రాగల 3 రోజులలో అధిక ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మన జిల్లాలో రాగల మూడు రోజుల వరకు (ఏప్రిల్ 27 నుంచి ఏప్రిల్ 30) వాతావరణ విశ్లేషణ వాతావరణ శాఖ అందించిందని, ఏప్రిల్ 27న తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు 36 నుంచి 40 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఏప్రిల్ 27న జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ఏప్రిల్ 28 నుంచి ఏప్రిల్ 30 వరకు పెద్దపల్లి జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుండి మూడు డిగ్రీలు అధికంగా ఉండే అవకాశం ఉందని, వాతావరణ శాఖ అంచనా ప్రకారం 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయ అవకాశాలు ఉన్నాయని, అదే సమయంలో వడ గాల్పులు వీచే అవకాశం , రాత్రిపూట వేడి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని , ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

-

# జమ్మూ కాశ్మీర్ లోనీ పహల్గామ్ లో పాక్ ఉగ్రవాదుల దాడికి నిరసనగా

### -హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో సుల్తానాబాద్ బంద్ పిలుపు విజయవంతం

**సుల్తానాబాద్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** జమ్మూకాశ్మీర్ లోనీ పహల్గామ్ లో హింసాత్మకమైన సంఘటన ఉగ్రవాదుల దాడికి నిరసనగా హిందూ ఐక్య వేదిక అధ్వర్యంలో బంద్ పిలుపుకు స్వచ్ఛందంగా వర్తక, వ్యాపారులు దుకాణాలు, మార్కెట్, పెట్రోల్ బంక్, వివిధ రకాల సంఘాలు, వాకర్స్ అసోసియేషన్, మత సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు, హిందూ బందువులు, ప్రజలు స్వచ్ఛందంగా అందరూ పాల్గొని బంద్ పిలుపు విజయవంతం చేశారు. ఈ కార్యక్రమములో పాల్గొని సంఘీభావం తెలిపిన బిజెపి జిల్లా అద్యక్షులు కర్రే సంజీవ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దు తరువాత శాంతి భద్రతలతో అభివృద్ధి పథంలో వెళుతున్న దేశంలో అలజడి రేపడానికి కేవలం హిందువులు అనే కారణం చేత కొంతమంది మతోన్మాద టెర్రరిస్టులు కాశ్మీర్లో హిందువులను క్షుణ్ణంగా తనకి చేసి మరీ కాల్చి చంపడం జరిగింది, ఈ హింసాత్మకమైన సంఘటనలో బలయిన హిందువుల ఆత్మ శాంతి కోరుతూ..అమరులైన భారతీయులకు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమములో బిజెపి జాతీయ నాయకులు ఎస్. కుమార్ , గుర్రాల మల్లేశం , మిట్టపల్లి ప్రవీణ్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజ్ తుమ్మ రాజ్ కుమార్, బిజెపి నాయకులు సౌదరి మహేందర్, కామని రాజేంద్రప్రసాద్, వేగొలపూ శ్రీనివాస్, లంక శంకర్, ఎగొలపూ సదయ్య గౌడ్, కోట నాగేశ్వర్, కందునూరి కుమార్, ఎనగందుల సతీష్, వనజా, భాగ్యలక్ష్మి, యేల్ల మల్లేశం, చిట్టవేని సదయ్య, రామస్వామి, బుర్ర సతీష్, కొల్లూరి సంతోష్, గుడ్ల వెంకటేష్, పల్లె తిరుపతి, శంకరయ్య, పవన్, సంపత్, రాగవులు, శేకర్ మాస్టర్, ఈశ్వర్, సాయి, శివ తో పాటు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### -ఇందిరమ్మ ఇండ్లలో అవినీతిని తావు లేదు-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సుల్తానాబాద్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** మహిళ మణులను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని మహిళ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం మున్సిపల్ ఆధ్వర్యంలో రూ.60 లక్షలతో కొనుగోలు చేసిన ట్రాక్టర్లు , ట్రాలీ లతోపాటు 3.75 లక్షల రూపాయలతో మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘానికి అందించిన ఆటోను స్థానిక నాయకులు , అధికారులు మహిళలతో కలిసి ప్రారంభించిన అనంతరం మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులతో ఏర్పాటు చేసిన స్కూల్ డ్రెస్ ల మేకింగ్ ను సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా సుల్తానాబాద్ మండల మహిళా సమైక్యకు ఒక బస్సు ఇచ్చేందుకు ప్రభుత్వం మంజూరి ఇచ్చిందన్నారు. ఈ బస్సును ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా ఆర్థికంగా ఎంతో ప్రయోజనం పొందడం జరుగుతుందని తెలిపారు. శ్రీనిధి మహిళా పెన్నిధిగా ఉండాలన్నదే లక్ష్యమని తెలిపారు.మహిళా సంఘాల సభ్యులకు గత ప్రభుత్వం రద్దు చేసిన బీమా సౌకర్యాన్ని పునరుద్ధరించనున్నట్టు చెప్పారు. మహిళా సంఘం సభ్యురాలు సహజ మరణం చెందితే రెండు లక్షల రూపాయలు, యాక్సిడెంట్ ద్వారా మరణం చెందితే పది లక్షల రూపాయలు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన సంక్షేమ పథకాలన్నీ తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని సబ్సిడీపై సోలార్ యూనిట్, రైస్ మిల్, పెట్రోల్ పంప్ లను సైతం ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పేదలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. ఇది నిరంతర ప్రక్రియ అని నాలుగు సంవత్సరాలు నిరుపేదలకు ఇండ్లు అందిస్తామని పేర్కొన్నారు. ప్రతి నిరుపేద నిబంధనల మేరకే ఇండ్ల నిర్మాణం చేపట్టుకోవాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి ఎవరైనా అవినీతికి పాల్పడితే ఎవరిని సహించేది లేదని స్పష్టం చేశారు. త్వరలోనే గట్టేపెల్లి నుండి సుల్తానాబాద్ కు కొత్త పైప్ లైన్ మరియు పట్టణంలో మంచినీటి ట్యాంకులను నిర్మిస్తామన్నారు. ప్రజలు మంచినీటికి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, దామోదర్ రావు, అబ్బయ్య గౌడ్, బిరుదు కృష్ణ, చిలుక సతీష్, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్, మెప్మా సీ ఈ ఓ స్వరూప మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, ఈపీఎం శ్రీనివాస్, మాజీ వార్డు కౌన్సిలర్లు, అధికారులు,మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు ప్రైవేటు టీచర్స్ లెక్చరర్ల నివాళి

### -ఉగ్రదాడికి నిరసనగా లో కొవ్వొత్తుల ర్యాలీ-దాడిని ఖండించిన టిపిటిఎల్ఏ సభ్యులు

**జమ్మికుంట, ఏప్రిల్26( ప్రజాజ్యోతి ):** జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడి కి నిరసనగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి బస్ స్టాండ్ వరకు శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రహమాన్ ఖాన్ మాట్లాడుతూ..అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరమని, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి దుఃఖంలో పాలుపంచుకుంటు న్నామని చెప్పారు.ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దేశాభివృద్ధికి,మానవత్వానికి వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు ఈ కష్ట సమయంలో ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. అనంతరం జగన్ మాట్లాడుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగాగ్ అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.. జమ్ము కశ్మీర్? పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఈ దాడితో భారత దేశం అంతా ఒక్కసారిగా ఉలిక్కి పడిందన్నారు.. పహల్గాం సమీపంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై పాశవికంగా దాడి చేశారు.తీవ్ర దిగ్భ్రాంతికి లోనవుతు ఉగ్రదాడిలో మరణించిన వారికి సంతాపం తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రహమాన్ ఖాన్, ప్రధాన కార్యదర్శి పోలు రాజశేఖర్, ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,సతీష్,రాజేందర్, కార్యవర్గసభ్యులుధనంజయ్,రాజేష్,పాల్గొన్నారు.




# పదేళ్ల ప్రభుత్వంలో బహుజనులకు ఒరుగబెట్టిందేమి లేదు

### మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్




**చిగురుమామిడి ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ గత 10 ఏళ్లు అధికారంలో ఉండి బడుగు బలహీన వర్గాలకు ఏం ఒరగబెట్టిందని రజితోత్సవ సభ జరుపుతుందో ప్రజలకు చెప్పాలని కెసిఆర్ ను కేటీఆర్ ను మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ డిమాండ్ చేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేయబడిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 8 లక్షల కోట్లు అప్పుల పాలు చేసి, బూటకపు మాటలతో అర చేతిలో వైకుంఠం చూపరన్నారు.వందల మంది దళిత బహుజనులు అసువులు బాసి ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. శ్రీకాంతా చారీ మొదలుకొని పోలీస్ కిష్టయ్య వరకు ఆత్మార్పణ చేశారని, కొండా లక్ష్మణ్ బాపూజీ, ఆచార్య జయ శంకర్, ఆలే నరేంద్ర లాంటి ఎందరో బహుజన నాయకులు పోరాటానికి ఊతమిచ్చారు. ప్రత్యేక రాష్ట్రం కోసం సబ్బండా కులాలు, సకల జనులు ఆత్మ గౌరవం కోసం పోరాడారన్నారు. దళిత బహుజనుల పోరాటంతో సాధించిన తెలంగాణాలో కేసీఆర్ కుటుంబం మాత్రం అధికారం అనుభవించిందని, వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నదని అన్నారు. బిఆర్ఎస్ హాయములో బహుజనులు బాగుపడ్డదే లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితున్ని ముఖ్యమంత్రిని చేసి తను కాపాల కుక్కలా ఉంటానని మాట తప్పి, దళితులకు మూడెకరాల భూమి ఇచ్చినందుకు రజతోత్సవ సభలు జరుపుతున్నారా అని ఎద్దెవా చేశారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యా, లక్ష ఉద్యోగాలని చెప్పి నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టినందుక ఈ రజితోత్సవ సభలంటూ దుయ్య బట్టారు. దళిత బంధు, బీసీ బంధు, రైతు బంధు, డబుల్ బెడ్ రూములు, కొత్త పెన్షన్లు, రేషన్ కార్డుల పంపిణి స్కీంలను పక్కకు పెట్టి కారణం రేసు ఫార్ములా, భూ ధందాలు, కాళేశ్వరం ప్రాజెక్ట్, లిక్కర్ స్కాంలతో అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుండి 23 శాతానికి తగ్గించిందని, కులగణనలో పాల్గొనకుండా బహుజన సమాజాన్ని అవమాన పరిచిందన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ కులాల వర్గీకర బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెడితే కేసీఆర్, కేటీఆర్ హాజరు కాకుండా ఆత్మ గౌరవం మీద దెబ్బ కొట్టారన్నారు. ఆత్మ గౌరవ భవనాలని బీసీ కులాలను విడదీసి కేవలం జెండాలు మోయడానికి జై కొట్టడానికి, ఓటు బ్యాంకు రాజకీయాలకు బీసీ సమాజాన్ని ఉపయోగించుకుందన్నారు. ప్రత్యేక తెలంగాణాలో కుటీర పరిశ్రమలు నెలకొల్పి కుల వృత్తులు ఆవిష్కరించబడుతాయని నమ్మిన కులాలకు గోర్లు బర్లు చేపల పేరు జెప్పి వారి జీవనోపాధిని కొల్లగొట్టిందన్నారు. గత 24 సంవత్సరాల నుండి పార్టీ అధ్యక్షుడు వర్కింగ్ ప్రెసిడెంట్ ముఖ్యమంత్రి మంత్రి పదవులు తమ కుటింబీకులే అనుభవిస్తూ బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని, ప్రజా ప్రాతినిధ్యాన్ని పక్కకు పెడిదే గత ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని పక్కకు పెట్టారన్నారు. ఇప్పటికైనా సోయి తెచ్చుకొని బహుజన సమాజ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే రజతోత్సవ సభలో పార్టీ అధ్యక్ష పదవి బీసీ డిక్లరేషన్ ను అమలు చేస్తామని ప్రతిపాదించాలని ఆయన డిమాండ్ చేశారు. అలా కాని పక్షములో చైతన్య పూరీతమైన బహుజన సమాజం రాబోయే కాలములో ఆ ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీని బంగాళఖాతములో కలపడం ఖాయమన్నారు. ఈ పత్రిక సమావేశంలో పాల్గొన్నవారు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రామోజీ రాజుకుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, పెసరి శ్రీనివాస్, చీకుట్ల సదానందం, గంగుల లింగం కుమార్ యాదవ్, పచ్చిమట్ల లింగమూర్తి గౌడ్, పోతర్ల శివాంజనేయులు, కక్కెర్ల సంపత్ కుమార్ గౌడ్, చౌదరి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ వేములవాడలో చల్మెడ కొవ్వొత్తుల నివాళి

**కోనరావుపేట:ఏప్రిల్.26(ప్రజా జ్యోతి):** జమ్ముకశ్మీర్లోని పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ వేములవాడలో అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తులతో నివాళిలు అర్పించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ అమాయకులపై దాడులు జరపడం చాలా బాధాకరమన్నారు కాశ్మీర్ లోని ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగడ సంతాపాన్ని తెలియజేశారు. ఈ దాడి చేసిన ఉగ్రవాదులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలన్నారు ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు కేంద్రం ఎటువంటి సంకోచం లేకుండా కఠినంగా వ్యవహరించాలనీ కోరుతు,మృతుల కుటుంబాలకు సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మచెట్టి విజయ్, సిరిగిరి చందు, గోలీ మహేష్, నరాల శేఖర్, జోగిని శంకర్, రూరల్ మండల అధ్యక్షుడు గోసుకుల రవి, తదితరులు ఉన్నారు.









# అందరికోసం న్యాయ విజ్ఞాన సదస్సులు

## -సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు

**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి:** సమాజం లోని అన్నీ వర్గాల ప్రజలకు న్యాయ విజ్ఞానం అందించేందుకే సదస్సులు నిర్వహిస్తున్నాం అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకి ఆయన ముఖ్య అతిథి గా హాజరై ఉపన్యసించారు . ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, న్యాయరంగానికి సంబంధించిన జడ్జీలు, న్యాయవాదులు, పోలిసులు కూడా నిత్య విద్యార్తులే నని, ప్రతి ఒక్కరూ సబ్జెక్ట్ నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సందర్బంగా సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నరసయ్య, కోటగిరి వెంకటస్వామి, గడ్డం శంకర్ రెడ్డి, దయ్యా రాజారాం లు వివిధ సామాజిక అంశాలు, చట్టాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్ , లోక్ అదాలత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, న్యాయవాదులు బోడ లక్ష్మణ్, బద్దం లక్ష్మారెడ్డి, దయాకర్ వర్మ, శేఖర్, నర్సయ్య, గోపి, వెంకటేష్, రాజేశ్వర్ గౌడ్ మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




# భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి:** ఇటీవల వెలువడ్డ ఇంటర్మీడియట్ ఫలితల్లో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంక్ సాధించిన ప్రముఖ న్యాయవాది మ్యాన నరహరి కూతురు మ్యాన ప్రహర్షిక, తెలంగాణ మైనారిటీ హైస్కూల్ లో చదువుతూ మంచి మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థుల్ని సీనియర్ సివిల్ జడ్జి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.




# జమ్ము కాశ్మీర్ మహాల్గాం ఉగ్రదాడినీ నిరసిస్తూ వట్టి మల్లలో కొవ్వొత్తుల ర్యాలి

**కోనరావుపేట: ఏప్రిల్.26(ప్రజా జ్యోతి):** జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ మండల కేంద్రంలోని వట్టిమల్ల గ్రామంలోనీ ప్రధాన కూడలి వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అమాయకులపై దాడులు జరపడం చాలా బాధాకరమని అన్నారు ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు ఉగ్రవాదులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు అలాగే మృతుల కుటుంబాలకు తన ప్రగడ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూత్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**చొప్పదండి ,ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం తొగురు మామిడికుంటకు చెందిన ఇరుగురాల శ్రీనివాస్ ను దాడి కేసులో అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్ ఐ ఎం. సురేందర్ తెలిపారు. అదే గ్రామానికి చెందిన కొమిరిశెట్టి నితిన్ అనే యువకుడిని బూతులు తిడుతూ కర్రతో దాడి చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

# ఉగ్రదాడి మృతులకు సుల్తానాబాద్ ఆర్యవైశ్యుల నివాళులు ద్విచక్ర వాహనాల ర్యాలీ

**సుల్తానాబాద్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాం వద్ద ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన భారతీయ పర్యాటకులు, హిందువుల ఆత్మకు శాంతి చేకూరాలని శనివారం సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్యులు, యూత్ ఆర్యవైశ్య సంఘం , వాసవి క్లబ్ , వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళు లర్పించడం జరిగింది, అమాయక ప్రజలపై జరిగిన ఉగ్రదాడిని ఆర్యవైశ్యులందరూ తీవ్రంగా ఖండించారు, దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు, నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలుపడం జరిగింది,, ద్విచక్ర వాహనాలతో పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించి పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు నల్లమాచూ ప్రభాకర్ మాట్లాడుతూ అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరం అన్నారు, ఈ ఉగ్రవాదుల దాడుల సంఘటన సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు, ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి , ప్రధాన కార్యదర్శి తోడుపునూరి రాజేంద్రప్రసాద్ , కోశాధికారి కొమురవెల్లి (కేబి) శ్రీనివాస్ , పల్ల కిషన్, అల్లంకి నందన్న , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొమురవెల్లి శ్రీకాంత్, పల్ల శ్రీనివాస్ (వాసు), నాయకులు పల్ల అనిల్ , పల్ల సురేష్ , అల్లెంకి హరీష్ , నాగమల్ల ప్రశాంత్, పుల్లూరి రమేష్ , సిరిపురం రమేష్ , పల్ల అశోక్ , తాటిపల్లి భూపతి, బాదం కృష్ణ , అల్లంకి హరిప్రసాద్ , కొమురవెల్లి శ్రీనివాస్, పల్ల సంతోష్, చకిలం వెంకన్న , అల్లెంకి సురేష్ , కాసం సత్యనారాయణ , రామిడి రవీందర్, కొమురవెల్లి హరీష్ , కొమురవెల్లి ప్రభాకర్ , కొమురవెల్లి రమేష్ , శివనత్రి వేణు , కొమురవెల్లి భాస్కర్, సముద్రాల ప్రశాంత్ , మహిళా సంఘం లీడర్స్ పల్లా రాజమణి , యాంసాని రమాదేవి , కొమురవెల్లి చంద్రకళ, కొమురవెల్లి సుజాత , కొమురవెల్లి జమున , ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మరోసారి అవమానం

**కోనరావుపేట: ఏప్రిల్.26(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ అధికారులు అధికారికంగా ఏర్పాటు చేసిన ప్లెక్సీలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఫోటో లేకపోవడంతో అవమానపరిచారని కొనరావుపేట మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కచ్చకాయల బాలరాజు అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూపదేండ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏకైక ఎమ్మెల్యే వేములవాడ నుంచి గెలిపొందిన ఆది శ్రీనివాస్ ను ప్రభుత్వం గౌరవించి విప్ పదవి ఇచ్చిన జిల్లా అధికారులు మాత్రం ఆది శ్రీనివాస్ కు సరియైన గౌరవం ఇవ్వడం లేదన్న విమర్శలు వస్తున్నాయనీ అన్నారు. చెప్పిన మాట వినడం పక్కన పెడితే ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో సైతం ఆయన ఫోటోలు పెట్టకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తుందనీ అన్నారు. మొన్నటికి మొన్న సిరిసిల్ల అపారెల్ పార్క్ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్, కేటీఆర్, బండి సంజయ్ ఫోటోలు ప్రోటోకాల్ ప్రకారం లేదని తెలియడంతో అధికారులు. ఆ ప్లెక్సీని తీసివేశారు. ఈ రోజు తంగళ్లపల్లి లో భూ భారతి ఆర్ వో ఆర్ చట్టం పై అవగహాన కార్యక్రమంలో బండి సంజయ్ తో పాటు కేటీఆర్ ఫోటోలు కూడా పెట్టి స్వాగతం సుస్వాగతం ప్లెక్సీని ఏర్పాటు చేశారు. కానీ అధికారి పార్టీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, జిల్లా లో ఏకైన ప్రభుత్వ ప్రతినిధి ఆది శ్రీనివాస్ ఫోటో లేకపోవడం తీవ్ర చర్చకు దారి తీస్తుందనీ మాట్లాడారు.

